క్లుప్తంగా

పేదోడికి అండగా ముక్తి ఆశ్రమం



పరామర్శిస్తున్న పుట్ట మధు

మంథని: పేదవారికి ఆఖరి మజిలీలో ఎలాంటి ఇబ్బందులు రాకూడనే మంథనిలో ముక్తి ఆశ్రమ్ నిర్మించినట్లు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు తెలిపారు. మంథనికి చెందిన ఆంజనేయులు తల్లి లక్ష్మి మరణించగా అద్దె ఇంట్లో కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇంటి యజమాని అంగీకరించలేదు. దీంతో పుట్ట లింగమ్మ ట్రస్టు ముక్తి ఆశ్రమంలో అంతిమ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ఆ కుటుంబ సభ్యులను పుట్ట మధు పరామర్శించారు.

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి



మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్

కాల్వశ్రీరాంపూర్: కాంగ్రెస్ ప్రభుత్వ విజయోత్సవాల్లో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సారయ్యగౌడ్ కోరారు. కాల్వశ్రీరాంపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 4న జిల్లా కేంద్రంలో నిర్వహించే సంబరాల్లో అన్నివర్గాల ప్రజలు పాల్గొని రేవంత్ సర్కార్‌ను ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ ఎంపీటీసీ రావి సదానందం, మాజీ సర్పంచు మాదాసి సతీశ్, నాయకులు సుధాకర్, మునీర్, శివరామకృష్ణ, రవి, సురేశ్, శ్యామ్, బూర్ల రవీందర్ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి మెట్లపూజ




సుల్తానాబాద్: పట్టణంలోని పూసాలరోడ్డులో అయ్యప్పస్వామి దీక్షాపరులు మెట్లపూజ ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. అయ్యప్పస్వాములు భజన చేశారు. గురుస్వాములు మురళి, మహేందర్, శ్రీనివాస్, తిరుపతి పాల్గొన్నారు.

విజయోత్సవ సభ విజయవంతం చేద్దాం

మంథని: పెద్దపెల్లిలో ఈనెల 4న జరిగే నిరుద్యోగ విజయోత్సవ సభ విజయవంతం చేయాలని కాంగ్రెస్ మంథని మండలాధ్యక్షుడు ఐలి ప్రసాద్ కోరారు. మంథనిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. గ్రామాల నుంచి రైతులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తరలి రావాలని కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పెండ్రు రమ, ప్రచార కమిటీ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, కిసాన్‌సెల్ టౌన్ అధ్యక్షుడు సరెడ్ల ఓదెలు ఉన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దు



విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు

కమాన్‌పూర్: కొత్తగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లు విధుల్లో నిర్లక్ష్యం చేయొద్దని ఎస్సై ప్రసాద్ అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లకు కమాన్‌పూర్ పోలీస్‌స్టేషన్ కేటాయించగా ఆదివారం వారు విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పై అధికారుల సలహాలు, సూచనలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఏఎస్సై ఖలీల్, హెడ్ కానిస్టేబుల్ బాబు ఉన్నారు.

రక్తదాన శిబిరం

గోదావరిఖనిటౌన్: టిప్పు సుల్తాన్ 274వ జయంతి సందర్భంగా రామగుండం కార్పొరేషన్ ముస్లిం వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక లేబర్ కోర్టు సమీపంలోని నూరాని అరబిక్ పాఠశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. వెల్ఫేర్ నాయకులు షేక్ హాజీ అలీ, మీర్ జాకీర్ అలీ, సయ్యద్ జానీ, జాకీర్ హుస్సేన్, షేక్ హుస్సేన్(బాజి), మోబిన్, మోయిన్, మునివర్, శానవాజ్ పాల్గొన్నారు.

దేశం, ధర్మరక్షణ కోసం పనిచేస్తాం

- బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్



కాషాయ జెండాలతో కవాతు నిర్వహిస్తున్న కార్యకర్తలు

గోదావరిఖనిటౌన్: దేశ, ధర్మ రక్షణ కోసం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ పనిచేస్తున్నాయని బజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు, విశ్వహిందూ పరిషత్ విభాగ కార్యదర్శి అయోధ్య రవీందర్ అన్నారు. స్థానిక శ్రీకోదండ రామాలయంలో ఆదివారం నిర్వహించిన త్రిశూల్ దీక్ష కార్యక్రమంలో వారు మాట్లాడారు. ధర్మ రక్షణ కోసం ప్రాణాలు సైతం అర్పించడానికి సిద్ధంగా తయారు చేయడానికే త్రిశూల్ దీక్షా కార్యక్రమం చేపట్టామని వారు పేర్కొన్నారు. దేశంలో హిందూ సమాజానికి సేవా, సురక్ష, సంస్కారం అందించడం తమ కర్తవ్యమన్నారు. అనంతరం త్రిశూల్ దీక్ష తీసుకున్న సుమారు 500 మంది కార్యకర్తలు శ్రీకోదండ రామాలయం నుంచి పట్టణంలో పలు ప్రధాన వీధులగుండా కాషాయ జెండాలు చేతబూని కవాతు నిర్వహించారు. జై శ్రీరాం, భారత్ మాతాకి జై అంటూ నినాదాలు చేశారు. వీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ స్వరూప్ కిరణ్‌గౌడ్, కార్యదర్శి నాగుల మల్యాల సత్యం, మాధవరపు వెంకటరావు, ఇసంపల్లి వెంకన్న, బజరంగ్‌దళ్ జిల్లా కన్వీనర్ సంపత్ యాదవ్, నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్, మోడం సురేందర్, బండ సమ్మయ్య, వెంకటస్వామి, సంపత్, రాజు, అరవింద్, శ్రీనివాస్, జలందర్, లింగన్న, మోహన్, రాజేశం, బాలు, రమేశ్, కిరణ్, వెంకటేశ్, ఐలయ్య, తిరుమల, జ్యోతి, మమత, అన్నపూర్ణ, భవానీ పాల్గొన్నారు.

రాజ్యాంగం దేశ ప్రజలకు దిక్సూచి



గోదావరిఖనిటౌన్: నివాళి అర్పిస్తున్న నరహరి

గోదావరిఖనిటౌన్: బీఆర్ అంబేడ్కర్, మహాత్మా జ్యోతిరావు పూలే పేరిట లక్ష పుస్తకాలు ముద్రించి పంపిణీకి కృషి చేస్తానని మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం, అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని జ్యోతిబాపూలే, అంబేడ్కర్ విగ్రహాలకు ఆయన పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనతరం పూలే, అంబేడ్కర్ జ్ఞాన మాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ ప్రజలకు దిక్సూచి అని అన్నారు. ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఉపాధ్యక్షులు మైస రాజేశ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీ–1 అడిషనల్ మెడికల్ ఆఫీసర్ కిరణ్‌రాజ్‌కుమార్, గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కందుల సంధ్యారాణి, ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం జాతీయ కోఆర్డినేటర్ ఎస్.వరుణ్‌కుమార్, జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, కార్యదర్శి కొంకటి లక్ష్మీనారాయణ, నాయకులు మైస రాజేశ్, కాంపెల్లి సతీశ్, మంతెన లింగయ్య, కృష్ణయ్య, గొర్రె రమేశ్, కార్పొరేటర్ ఐత శివకుమార్, ఆలయ ఫౌండేషన్ సీఈవో తీట్ల రమేశ్‌బాబు పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయసాధనకు కృషి చేయాలి

రామగిరి: బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు ప్రతీఒక్కరు కృషి చేయాలని మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి అన్నారు. సెంటినరీకాలనీలో ఆదివారం ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భారత రాజ్యాంగం ఆమోదం ఆత్మగౌరవ సభ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ముందుగా మార్కెట్ చౌరస్తాలోని అంబేడ్కర్, పూలే విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రతినిధులు బత్తుల శంకర్, వరుణ్‌కుమార్, బాపన్న, ముల్కూరి శ్రీనివాస్, పి.వి.గౌడ్, గాండ్ల మోహన్, బొంకూరి మధు, బానేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాల పెంపుపై సీఎం ప్రకటన చేయాలి



మాట్లాడుతున్న మధు

గోదావరిఖని: సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన ప్రకటన చేయాలని సీఐటీయూ అనుబంధ ఎస్‌సీకేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం రాష్ట్ర అధ్యక్షుడు దూలం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 4న పెద్దపల్లి పర్యటనకు వస్తున్న సీఎం కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై మాట్లాడాలన్నారు. సీఎం సభలో ప్రభుత్వం వైపు నుంచి ప్రకటన రాకపోతే కోల్‌బెల్ట్ ప్రాంతంలోని ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను కాంట్రాక్ట్ కార్మికుల పోరాట కేంద్రాలుగా మార్చుతామన్నారు. ఎమ్మెల్యేల పర్యటనలు ఎక్కడికక్కడ అడ్డుకుంటామని తెలిపారు. సమావేశంలో నాయకులు బ్రహ్మాచారి, ఉల్లి మొగిలి, రాజన్న, శారద, మహేందర్, శేఖర్, రాజేశం, లచ్చన్న, రవి, రామన్న, కృష్ణమాచారి పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీ విజేతలకు బహుమతి ప్రదానం



పెద్దపల్లిరూరల్: బహుమతి ప్రదానం చేస్తున్న ఎంఈవో సురేందర్



మంథని: బహుమతి అందిస్తున్న ఎంఈవో దాసరి లక్ష్మి

పెద్దపల్లిరూరల్/మంథని/పాలకుర్తి/సుల్తానాబాద్/ఎలిగేడు/జూలపల్లి/కాల్వశ్రీరాంపూర్/ముత్తారం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన విజయోత్సవాలపై విద్యార్థులకు ఆదివారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందించారు.

ఖని ఆర్టీసీ డిపోలో వనభోజన కార్యక్రమం



భోజనం చేస్తున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యులు

గోదావరిఖనిటౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు ఆదివారం కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని డిపో మేనేజర్ ఎం.నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వనభోజనాలు చేశారు. అధికారులు కె.గీతాకృష్ణ, ఎం.సంధ్యారాణి, ఎన్.పద్మావతిగౌడ్, జె.ఆర్ రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

• మృతుల కుటుంబాలకు పరామర్శ

పాలకుర్తి: మండలంలోని కుక్కలగూడూర్ గ్రామానికి చెందిన నల్లపు అవినాష్, బడుగు సాగర్, కుదిరె సాగర్ కుటుంబాలను ఆదివారం రాత్రి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతిచెందారు. ఈ మేరకు వారి ఇళ్లకు వెళ్లిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

• ఉరేసుకుని వ్యక్తి మృతి

గోదావరిఖని: స్థానిక ద్వారకానగర్‌కు చెందిన డి.బాలకృష్ణ(38) ఆదివారం ఉరేసుకుని మృతి చెందినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. మద్యానికి బానిసైన బాలకృష్ణ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకున్నాడు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు పేర్నునారు. అలాగే స్థానిక కాకతీయనగర్‌కు చెందిన మహ్మద్ అస్రఫ్(24) అనే వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడిని ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

• అదుపుతప్పి చెట్టును ఢీకొన్న కారు

పాలకుర్తి: బసంత్‌నగర్ విమానాశ్రయం సమీపంలోని కురుమపల్లి గ్రామశివారులో ఆదివారం కారు అదుపుతప్పి చెట్టును ఢీకొన్నంది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈసాలతక్కళ్ళపల్లి నుంచి ధర్మారం క్రాస్‌రోడ్డు వైపు వెళ్తున్న కారు మార్గమధ్యంలో కురుమపల్లి గ్రామ వైకుంఠధామం ఎదురుగా రహదారిపై ఉన్న గుంతను తప్పించబోయి రహదారి పక్కనే గల చెట్టును ఢీకొట్టి పొలాల్లోకి వెళ్లింది. దీంతో కారులోని రెండు బెలూన్లు తెరుచుకోవడంతో అందులో ప్రయాణిస్తున్న వారు స్వల్పగాయలతో బయటపడ్డారు. స్థానికులు అందించిన సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను గోదావరిఖని ఆసుపత్రికి తరలించారు.

• విద్యార్థులతో రాజకీయం తగదు

ముత్తారం: ప్రజల్లో ఉనికి కోల్పోయిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆలయం లాంటి విద్యాలయంలో రాజకీయం చేయడం తగదని మంథని డివిజన్ కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ అన్నారు. ముత్తారంలోని కేజీబీవీ పాఠశాల సమీపంలో స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కేజీబీవీలో అన్ని సౌకర్యాలు ఉన్నా రాజకీయం కోసం విద్యార్థులను వాడుకోవడం సిగ్గు చేటన్నారు. యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్, యూత్ నాయకులు బియ్యాని శివకుమార్, ప్రవీణ్, శ్రీకాంత్, రాజ్‌కుమార్, అవినాష్, కిరణ్, ప్రశాంత్ ఉన్నారు.

• సుప్రీం తీర్పు హర్షణీయం

రామగుండం: క్రైస్తవ మతాచారాలు పాటించేవారు ఎస్సీ రిజర్వేషన్లు పొందడానికి హిందువులుగా పేర్కొనడాన్ని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబోమని ఇటీవల సుప్రీం ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎస్సీ రిజర్వేషన్ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు బుసిపాక సంతోష్ మహారాజ్ అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్‌చౌక్ కూడలిలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

• గీతకార్మిక కార్యవర్గానికి సన్మానం

జూలపల్లి: మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యవర్గాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆదివారం సన్మానించారు. స్థానిక ఎల్లమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులను సన్మానించారు.

• సింహగర్జన సభకు తరలిన నాయకులు

రామగుండం/ధర్మారం/కమాన్‌పూర్/జూలపల్లి/ఎలిగేడు/కాల్వశ్రీరాంపూర్: సికింద్రాబాద్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన మహాసభకు ఆదివారం మండలంలోని వివిధ గ్రామాల నుంచి మాలలు అధిక సంఖ్యలో తరలివెళ్లారు.

• ఎమ్మెల్సీగా గెలిపించండి

గోదావరిఖని: లెక్చరర్ ఫోరం రాష్ట్ర కన్వీనర్‌గా పనిచేస్తున్న తనను రానున్న పట్టుభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలని పోకల నాగయ్య కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

• 3న భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు

సుల్తానాబాద్: గీతా జయంతిని పురస్కరించుకొని టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ 2024 గీతా జయంతి ఉత్సవాల్లో భాగంగా 3న జిల్లాలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించనున్నట్లు టీటీడీ ఉమ్మడి జిల్లా కార్యనిర్వహణాధికారి రామిరెడ్డి కృష్ణమూర్తి, మెంగని చంద్రశేఖర్ తెలిపారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం పక్కన అరవింద పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 99120 78519 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

• ఏబీవీపీ నగర కార్యదర్శిగా సిద్ధార్థ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ ఏబీవీపీ నగర కార్యదర్శిగా మెరుగు సిద్ధార్థను నియమించినట్లు జిల్లా కన్వీనర్ రాజశేఖర్ ప్రకటించారు. పట్టణంలో ఆదివారం సమావేశం నిర్వహించి కమిటీని ప్రకటించారు. నగర ఉపాధ్యక్షులుగా అజయ్, హరీశ్, అరవింద్, సంజయ్, గణేశ్, నగర సంయుక్త కార్యదర్శులుగా నవదీప్, సిద్ధార్థ, శ్రీనివాస్, హర్షవర్ధన్, వేణు, నగర హాస్టల్స్ ఇన్‌చార్జిగా రామ్‌చరణ్, సోషల్ మీడియా ఇన్‌చార్జిగా వెంకటేశ్, ఖేల్ కన్వీనర్ ఆశిష్, ఎస్ఎఫ్‌డీ కన్వీనర్ సందీప్, ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ అభిరామ్, కార్యవర్గ సభ్యులుగా విష్ణువర్ధన్, రిత్విక్, వరుణ్, హరీశ్, కౌశిక్, చరణ్, సాయిచరణ్, కార్తీక్‌ను నియమించారు.

ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు సహకరించాలి

పాలకుర్తి: జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేయనున్న విమానాశ్రయం బసంత్‌నగర్‌లో ఏర్పాటయ్యేలా తమవంతు సహకారం అందించాలని మండల పరిధిలోని వివిధ గ్రామాల యువకులు, నాయకులు మధ్యప్రదేశ్ ఐఅండ్‌పీఆర్ ప్రిన్సిపల్ సెక్రటరీ పరికిపండ్ల నరహరిని కోరారు. బసంత్‌నగర్‌కు ఆదివారం వచ్చిన నరహరిని వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. విమానాశ్రయాన్ని అంతర్గాంలో ఏర్పాటు చేస్తారని ఇటీవల వచ్చిన వార్తల నేపథ్యంలో ఇప్పటికే సర్వే పూర్తయిన బసంత్‌నగర్‌లోనే విమానాశ్రయం ఏర్పాటయ్యే విధంగా కృషి చేసి పాలకుర్తి మండల అభివృద్ధికి సహకరించాలని విన్నవించారు. గుండా రమేశ్, వైద్య నరేశ్, నారసత్తయ్య, పాత దేవేందర్, కన్నం వెంకటేశ్, కాదాసు సంపత్, ఓడ్నాల రాజు, తిప్పని రాజ్‌కుమార్, తుంగ రాంచరణ్, శ్యాంకుమార్ ఉన్నారు.

గ్రాడ్యుయేట్లతో ఆత్మీయ సమ్మేళనం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో ఆదివారం ప్రసన్న హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్లతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి రాజీనామా చేసిన ప్రసన్న హరికృష్ణ రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజన్న, నోమూరి శ్రీధర్ రావు, రాజ్‌కుమార్, మనోజ్ తదితరులున్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో 1993–98 (6వ తరగతి నుంచి 10వ తరగతి) వరకు చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆటపాటలతో సందడి చేశారు. విద్యాబోధన చేసిన గురువులను సన్మానించారు.



కమాన్‌పూర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పురాతన భవనం ప్రమాదకరంగా మారింది. భవనానికి సంబంధించిన కిటికీల స్లాబ్‌లు ఊడిపోయి కిందపడే ప్రమాదం నెలకొని ఉంది. పురాతన భవనం పక్కనే ప్రాథమిక పాఠశాల, మూత్రశాల ఉండడంతో అటుగా వెళ్లే విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే ప్రమాదంగా ఉన్న వాటిని తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500

సింగరేణి వార్తలు

ఆర్జీ–3లో 99శాతం బొగ్గు ఉత్పత్తి

రామగిరి: ఆర్జీ–3లో 99శాతం, ఏపీఏలో 274శాతం బొగ్గు ఉత్పత్తి సాధించినట్లు ఆదివారం ఆర్జీ–3, ఏపీఏ జీఎంలు ఎన్.సుధాకర్‌రావు, కొప్పుల వెంకటేశ్వర్లు వేర్వేరుగా ప్రకటనలో తెలిపారు. నవంబర్‌లో ఆర్జీ–3లో నిర్దేశించిన 5.68 లక్షల టన్నులకు గాను 99శాతం బొగ్గు ఉత్పత్తి, 93శాతం మట్టి తీయడం, 6.44 లక్షల టన్నుల బొగ్గురవాణా చేసినట్లు పేర్కొన్నారు. ఏపీఏ గనిలో నవంబర్‌లో నిర్దేశించిన 0.08 లక్షల టన్నులకు గాను 0.23 లక్షల టన్నులు అనగా 274శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 0.11 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. భవిష్యత్‌లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి సమష్టిగా కృషి చేస్తామన్నారు. నూతనంగా ఉద్యోగంలో చేరుతున్న కార్మికులు ఉన్నతాధికారులు, సీనియర్ల సలహాలు, సూచనలతో రక్షణతో కూడిన ఉత్పత్తికి ప్రాధాన్యం ఇస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలన్నారు.

కార్మిక సమస్యల పరిష్కారంలో విఫలం



మాట్లాడుతున్న కృష్ణ

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి గని కార్మిక సమస్యలు పరిష్కరించడంలో సింగరేణి గుర్తింపు సంఘం విఫలమైందని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.కృష్ణ అన్నారు. ఆర్జీ–2 ఏరియా యైటింక్లయిన్‌కాలనీ ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఏడాది గడిచినా పెండింగ్‌లో ఉన్న గని కార్మికుల సమస్యలపై స్ట్రక్చరల్ మీటింగ్‌లో మాట్లాడలేదు. సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి తీసుకురావాల్సిన సంఘం నాయకులు యాజమాన్యానికి తొత్తులుగా మారి పైరవీలకు మాత్రమే పరిమితం అయ్యారని ఆరోపించారు. గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేశ్, బి.అశోక్, నాయకులు తిరుపతి, చంద్రయ్య, శ్రీనివాస్‌రెడ్డి, రాజయ్య, రవికుమార్, రాజు, రాజనర్సు పాల్గొన్నారు.

ర్యాపిడ్ గ్రావిటీ పనులు త్వరగా పూర్తి చేయాలి



నీటిని పరిశీలిస్తున్న టీబీజీకేఎస్ నాయకులు

గోదావరిఖని: నీటిని శుభ్రపరిచే ర్యాపిడ్ గ్రావిటీ పనులు నత్తనడకన సాగుతున్నాయని, పనులు త్వరగా పూర్తి చేయాలని టీబీజీకేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గోదావరి నదిని ఆదివారం వారు పరిశీలించారు. రామగుండం రీజియన్‌లోని నాలుగు ఏరియాలకు గోదావరి నది నుంచి పంపింగ్ ద్వారా యాజమాన్యం నీటి సరఫరా చేస్తోందన్నారు. సింగరేణి కార్మికుల కుటుంబాలకు కలుషిత మంచినీరు సరఫరా అవుతుండడంతో కార్మికులు రోగాల బారిన పడుతున్నారన్నారు. కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మిక వాడల్లో చేతిపంపులు వేయాలని కోరారు. రూ.వందల కోట్ల లాభాలు వస్తున్నాయని చెప్తున్న యాజమాన్యం కార్మికులకు మంచినీటి సరఫరాలో మాత్రం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు. ర్యాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ బెడ్‌ల నిర్మాణ పనులు నత్తనడకన కొనసాగుతున్నాయని, వీటి నిర్మాణం త్వరితగతిన చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మాదాసి రామ్మూర్తి, నూనె కొమురయ్య, వడ్డెపల్లి శంకర్, చెల్పూరి సతీశ్, దూట శేషగిరి, కొండ్ర అంజయ్య, జనగామ మల్లేశ్, బొగ్గుల సాయి పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

గోదావరిఖని: కార్మిక హక్కులు హరించేలా తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా ఉద్యమించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు కోరారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. అంగన్‌వాడీ, ఆశా, మిడ్ డే మీల్స్ తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు సమాన పనికి సమానవేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కనీస వేతన చట్టం ప్రకారం రూ.26 వేల వేతనాన్ని అమలు చేయాలన్నారు. హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు కె.విశ్వనాథ్, అశోక్‌గాయన్, ఎస్కే మదర్, విజయ్, రామకృష్ణ, వెంకటేశ్వర్లు, రాంసింగ్, అరెల్లి కృష్ణ పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

ఓదెల: మండలం పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని మడక, పొత్కపల్లి గ్రామాల్లో ఎస్సై జి.అశోక్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. అనుమతి లేని వాహనాలకు జరిమానా విధించారు.

కరాటేలో విద్యార్థులకు గోల్డ్‌మెడల్



విద్యార్థులను అభినందిస్తున్న ఆర్గనైజర్ సంతోష్

సుల్తానాబాద్: పట్టణంలోని ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు కరాటే కింగ్ ఫూలో ఇద్దరు విద్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు నిర్వాహకులు సంతోష్ ప్రకటించారు. వరంగల్‌లో బీఎంఆర్ ఆధ్వర్యంలో జరిగిన సెకండ్ నేషనల్ లెవెల్ ఓపెన్ కరాటే– కుంగ్ ఫూ చాంపియన్ షిప్–2024 వారి చీఫ్ ఆర్గనైజర్ బండారి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పోటీలలో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థి జి.హర్షవర్ధన్ రెండు గోల్డ్ మెడల్స్, గవర్నమెంట్ స్కూల్‌కు చెందిన అభినయ్‌కు అండర్–14 విభాగంలో బంగారు పతకాలు సాధించారని తెలిపారు. మంకీ ఫిస్ట్ కింగ్ ఫూ మాస్టర్ జి.సతీశ్ అభినందించారు.